మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో
విద్యార్థుల కోసం ఎంతో కృషి

మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాల, వసతి గృహాలో ఆకస్మికంగా తనిఖీ

మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్, ఉద్యాన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎండి షేక్ యాస్మిన్ బాషా

విద్యార్థులతో కలిసి అల్పాహారం చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి, ప్రత్యేక అధికారి ఎండి షేక్ యాస్మిన్ బాషా

వనపర్తి ప్రతినిధి జనవరి 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహ విద్యార్థుల కోసం చక్కటి కామన్ డైట్ మెనూ అమల్లోకి తెచ్చిందని మైనారిటీ సంక్షేమశాఖ డైరెక్టర్, ఉద్యాన శాఖ డైరెక్టర్, ఆయిల్ ఫెడ్ ఎండి షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సీనియర్ మహిళా ఐఏఎస్ అధికారులు బాలికల వసతిగృహాల్లో బసచేయాలని రాష్ట్ర ప్రభుత్వ చేసిన సూచన మేరకు వనపర్తి జిల్లాకు ప్రత్యేక అధికారిగా మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ బాషా బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహాన్ని సందర్శించి రాత్రి అక్కడే బస చేశారు. గురువారం ఉదయాన్నే విద్యార్థులతో కలిసి ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాఠశాలకు వచ్చిన స్థానిక శాసనసభ్యులు తూడి మేఘారెడ్డితో కలిసి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థుల కోసం ఎంతో కృషి చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగానే బాలికల వసతి గృహాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి, కామన్ డైట్ మెనూ అమలు ఏ విధంగా జరుగుతుందో తెలుసుకోవడానికి సీనియర్ ఐఏఎస్ మహిళా అధికారులను బాలికల వసతి గృహాల్లో బస చేసేందుకు ప్రత్యేకంగా పంపిస్తుందని చెప్పారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, దాదాపు 200 శాతం కాస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని గుర్తు చేశారు. ఇక్కడ పాఠశాలలో, వసతి గృహంలో మంచి సౌకర్యాలు ఉన్నాయని, ఇక్కడ సిబ్బంది తమ దృష్టికి తెచ్చిన సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. అనంతరం, జిల్లా కేంద్రంలో కేడిఆర్‌నగర్‌లో ఉన్న తెలంగాణ ప్రభుత్వం మైనారిటీ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాల వసతి గృహంలోని కిచెన్‌ను పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి సూచించారు. వంట సామాగ్రి నిల్వకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి ఆరా తీశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి బీరం సుబ్బారెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆఫ్జాలుద్దీన్, మైనారిటీ కళాశాల ప్రిన్సిపల్ హవిలా రాణి, ఉద్యాన శాఖ అధికారులు, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకంగా
పథకాల లబ్ధి చేకూరాలి

నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్‌టౌన్, జనవరి 23 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు కొత్త సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని, ఎవరు ఆందోళన చెందవద్దని నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచిం చారు. గురువారం మక్తల్ పట్టణంలోని కేశవ నగర్ వార్డు కమిటీ హాల్‌లో 3, 7, 11, 15 వార్డులకు సంబంధించిన వార్డు సభను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొత్తగా అమలయ్యే నాలుగు పథకాల అమలుపై ఎలాంటి అనుమానాలు, సందేహాలు పెట్టుకోవద్దని చెప్పారు. అర్హత కలిగిన వాళ్ళ పేర్లు జాబితాలో లేకపోతే ఆయా వార్డు సభలలో లేదా మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రంలో మళ్ళీ పథకాల లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే వార్డు సభలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ద్వారా కొత్త పథకాల అమలు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ఆమె స్పష్టం చేశారు. అయితే సభలో కొందరు గతంలో మక్తల్ మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు తమకు జాబ్ కార్డులు ఉండేవని, ఇప్పుడు జాబ్ కార్డులు లేవని, తమకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలని జిల్లా కలెక్టర్‌ను వార్డు ప్రజలు కోరారు. స్పందించిన కలెక్టర్ ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని చెప్పారు. అనంతరం మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్న కలెక్టర్ అక్కడ కొనసాగుతున్న ఆన్ లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్, వార్డు కౌన్సిలర్ జగ్గలి రాములు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్, కోరి నరసింహ, కర్రెమ్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు కార్యాలయ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

అర్హులకు సంక్షేమ పథకాలు
అందించడమే కాంగ్రెస్ లక్ష్యం :ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

నారాయణపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమపథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. గురువారం జాజపూర్‌తో బాటు ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలో పాల్గొని మాట్లాడుతూ ప్రజా ప్రభు త్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రె స్ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి అన్నారు. గ్రామాల్లో చేసిన సర్వేలలో పేరు లేనంత మాత్రాన ప్రజలు అధైర్య పడాల్సిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే దిశలో ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ప్రభుత్వం కల్పించిన ప్రతి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కార్యకర్తలు ప్రజలకు చేరవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, మోహన్‌రెడ్డితో బాటు ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

నేతాజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ
కృషి చేయాలి : ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్‌లో స్వాతంత్ర సమరయోధులు, నేతాజీ శుభాష్ చంద్రబోస్ 128 వ జయంతి వేడుకలు

నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీ డికే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 23 ప్రభాతవార్త: స్వాతంత్ర సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కృషి మరువలేనిదని, నేటి యువతకు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తి దాయకమని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మహబూబ్‌నగర్ టు టౌన్ సర్కిల్ లోని నేతాజీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి ఎంపీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేతాజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర నాయకురాలు పద్మజా రెడ్డి, కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమృత్ సిటీ నుంచి స్మార్ట్ సిటీగా ఎదగాలి

- ఎంపీ డీకే అరుణ సహకారంతో త్వరితగతిన అభివృద్ధి చేసుకుందాం
- మహబూబ్‌నగర్ మున్సిపల్ చివరి సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
- హాజరైన ఎంపీ డీకే అరుణ

మున్సిపల్ ట్రాక్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 23 ప్రభాతవార్త: పార్టీలు ఏవైనా గత సంవత్సర కాలంగా ప్రజల కోసం పనిచేసి మహబూబ్‌నగర్ గౌరవాన్ని పెంచారని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ చివరి కౌన్సిల్ సమావేశానికి ఎంపీ డీకే అరుణతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గత సంవత్సరం నుంచి చిత్తశుద్ధితో పనిచేశారని, నిధులు కేటాయింపులో ఎలాంటి తారతమ్యం లేకుండా పార్టీలకు అతీతంగా మహబూబ్ నగర్ పట్టణ అభివృద్ధియే ఎజెండాగా అందరూ పనిచేశారని ఆయన కౌన్సిల్ సభ్యులను అభినందించారు. మహబూబ్‌నగర్ గతంలో 140 మున్సిపాలిటీలలో ఒకటిగా ఉండేదని ముఖ్యమంత్రిని ఒప్పించి, ఇప్పుడు 15 మున్సిపల్ కార్పొరేషన్ =లలో ఒకటిగా మన మహబూబ్‌నగర్ ను మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ చేసుకోవడం జరిగిందని, ఈ కౌన్సిల్ హయాంలోనే మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ కావడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ అమృత్ సిటి నుంచి స్మార్ట్ సిటిగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపి డికె అరుణ సహకారంతో కేంద్ర ప్రభుత్వంలోని అర్బన్ డెవలప్మెంట్ మంత్రిత్వ శాఖ నుంచి, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు తెచ్చుకొని త్వరితగతిన మహబూబ్ నగర్ అభివృద్ధి చేసుకుందాం అని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ గత సంవత్సర కాలంలో జనరల్ ఫండ్ నుంచి 165 కోట్లు, టియుఎఫ్ఐడిసి నిధుల నుంచి 35 కోట్ల అభివృద్ధి పనులు కొన్ని ప్రారంభించుకోవడం మరికొన్ని టెండర్లు పూర్తి చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా ప్రతి కౌన్సిలర్ కు నిధులు కేటాయించామని ఆయన స్పష్టం చేశారు. రూ.276 కోట్ల అమృత్ పథకం సంబంధించిన ఫైల్స్ ఆగిపోవడంతో ఆ ఫైల్ ను కేంద్ర ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి, ఆ ఫైల్‌ను కదిలించామని, , రాష్ట్ర ప్రభుత్వం వాటికి టెండర్లు కూడా పూర్తి చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్‌గా అప్ గ్రేడ్ కావడం వల్ల 400 కోట్ల డిపిఆర్ తయారు చేయడం జరిగిందని, ముఖ్యమంత్రి ఈ రిపోర్టును అందజేస్తామని , కార్పొరేషన్ అభివృద్ధి కి 250 కోట్ల ఇవ్వాలని ముఖ్యమంత్రి గారిని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కౌన్సిల్‌లో కౌన్సిల్ సభ్యులు పనిచేసిన తీరు ఎంతో సహృద్భావ వాతావరణంలో సాగిందని ఇది ప్రజల శ్రేయస్సుకు, అభివృద్ధికి కలిసి పనిచేసిన తీరు మహబూబ్‌నగర్ గౌరవాన్ని మరింత పెంచిందని, వచ్చే కార్పోరేటర్లు సైతం ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

మున్సిపల్ బిల్ కలెక్టర్‌ను
సస్పెన్షన్ చేసిన జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ బిల్ కలెక్టర్ బి.పావని ని సస్పెండ్ చేస్తున్నట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని 13వ వార్డుల్లో నిర్వహించిన 4 పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు నిర్వహించిన గ్రామసభకు ప్రత్యే క అధికారిగా హాజరు కావాల్సిన మున్సిపల్ బిల్ కలెక్టర్ పావని గైర్హాజ రు కావడంతో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన బి.పావనిని విధుల నుండి సస్పెండ్ చేసినట్లు నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ గురువారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి
రేషన్ కార్డులు అందిస్తాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

రూ.70 లక్షలతో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

వార్డు సభల్లో దరఖాస్తుల స్వీకరణ

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 23 ప్రభాతవార్త: అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సద్దలగుండు, మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని వార్డు నెంబర్ 37లో రూ.70 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్లు , అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం శంకుస్థాపన చేసి, కాలనీలో నిర్మాణం చేసిన సిసి రోడ్ ను ఆయన ప్రారంభించారు. వార్డులోని ఆంజనేయ స్వామి ఆలయం ప్రాంగణంలో నూతన షెడ్ నిర్మాణం చేపట్టేందుకు ముడా నిధులతో నిర్మాణం చేపట్టేందుకు ఎస్టిమేట్స్ చేయమని ఆయన అధికారులను ఆదేశించారు. వార్డులో రూ.5లక్షలతో రేనోవేషన్ చేసిన మహిళా సంఘ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సద్దలగుండులో జరిగిన ప్రజాపాలన వార్డు సభలో ముఖ్య అతిథిగా పాల్గొని, వార్డు సభను ఆయన పరిశీలించారు. ప్రజల చేత అయన స్వయంగా దరఖాస్తులు తీసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పేద ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇవ్వలేదని ఆయన విమర్శించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో కేవలం సంవత్సర కాలంలో నూ. 150 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు భవనాలు కట్టిస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తామని , నాలుగు సంవత్సరాలుగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే నిరంతర ప్రక్రియ కొనసాగుతోంది అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కౌన్సిలర్ స్వప్న, లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నయీం, క్రిస్టియన్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు శామ్యూల్ దాసరి, పులిజాల రవికిరణ్, శ్రీనివాస్, విజయ్ కుమార్, రాములు, కురుమూర్తి, బురాన్, వేంకటాచారి , మున్సిపల్ డిఇ నర్సింహా, ఎఇ వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలి

రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

వనపర్తి ప్రతినిధి జనవరి 23 ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సెంటు భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలని రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. గురువారం మధ్యాహ్నం పాన్‌గల్ మండలం గ్రామ సభలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై అధికారులతో మాట్లాడుతూ కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ వస్తుందని ఉపాధి హామీ పనిలో కాకుండా బయట పనికి పోవచ్చని అంతమాత్రాన వారిని అనర్హులుగా చెప్పలేమని చెప్పారు. అందువల్ల ఉపాధి హామీలో కూలీ, జాబ్ కార్డుకు సంబంధం లేకుండా సెంటు భూమి లేని కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని ఆదేశించారు. బయట ఎవరో చెప్పే మాటలు, దుష్ప్రచారాలను నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మంజూరు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. పిల్లలకు బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి వసతులు, నాణ్యమైన విద్యా అందించడం జరుగుతుంది. కాబట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. పౌష్టికాహారంతో పాటు కనీస వ్యాయామం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం 61 మంది కళ్యాణ లక్ష్మి, 2 శాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు అందరినీ గుర్తించడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యమని, గ్రామ సభ అనేది చాలా బలమైన వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాన్‌గల్ గ్రామంలో ఇటీవల చేసిన రైతు రుణమాఫీ లో 658 మంది రైతులకు 5.30 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రైతు భరోసా కింద 25 ఎకరాల భూమిని వ్యవసాయ యోగ్యత లేని భూమిగా గుర్తించినట్లు తెలియజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ప్రత్యేక అధికారి ఉమాదేవి, తహశీల్దార్, ఎంపీడిఓ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి జూపల్లి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులను అందుకుంటున్న లబ్ధిదారులు

అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడుపుతున్న ఘనత సీఎం రేవంత్‌రెడ్డిది

అధికారం లోకి వచ్చిన యేడాది లోనే హామీల అమలు

ఇందిరమ్మ రాజ్యమంటే ఇంటింటా సౌభాగ్యమే...

ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

కల్వకుర్తి, జనవరి23 ప్రభాతవార్త: మహిళకు ఉచిత ప్రయాణం గొప్ప నిర్ణయమని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. పేదల ఇళ్ళల్లో వెలుగులు నింపేందుకు ఉచితంగా 200 యూనిట్ల కరెంటు ఉచితంగా అందిస్తున్నామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. గురువారం కల్వకుర్తి మండలం కుర్మిద్ద గ్రామంలో ఎంపీడీవో వెంకట్‌రాములు అధ్యక్షతన ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ మల్లు రవి, ఎంఎల్ఏ కసిరెడ్డి నారాయణరెడ్డి, రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ మహిళలకు ఉచితంగా 500 రూపాయలకే వంట గ్యాస్‌ను అందిస్తున్నామని ఈ సందర్భంగా ఎంపీ మల్లురవి పేర్కొన్నారు. నిరుపేదలకు రైతులకు ఇందిరమ్మ రైతు భరోసా కింద 12వేల రూపాయలు ఇస్తున్నాను ఎంపీ మల్లు రవి అన్నారు. రేషన్ కార్డులు లబ్ధిదారులకు సన్నబియ్యం అందిస్తామన్నారు. సన్న వడ్ల పండించే రైతులకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అర్హులైన ప్రతి లబ్ధిదారులకు 5లక్షల రూపాయలు ఇస్తున్నామని ఎంపీ మల్లు రవి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట తప్పని ..మడమ తిప్పని నేత అని ఎంపీ అన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ మల్లు రవి

అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడుపుతున్న సీఎం.

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అధికారంలోకి వచ్చిన నెలలోపే హామీలని నెరవేర్చిన ప్రజా పాలన కాంగ్రెస్సేదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రైతు భరోసా పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పక్షాన నిలబడే -మిగతా4లో..

మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది

గద్వాల, జనవరి 23 ప్రభాతవార్త : మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ అన్నారు. గురువారం దౌదర్ పల్లి మెడికల్ కళాశాల వద్ద ఐదు కోట్ల రూపాయల వ్యయంతో జిల్లా మహిళ సమాఖ్య భవన నిర్మాణ పనులకు స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది కోటీశ్వరులు కావాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి సంవత్సరం పాఠశాలల విద్యార్థులకు రెండు జతల స్కూల్ యూనిఫారాలు కొట్టేందుకు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా జిల్లాకు 7 వేల ఇండ్లు మంజూరు కాబోతున్నందున, ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇటుకల తయారీ యూనిట్లను మహిళా సంఘాలకు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకులు కూడా విరివిగా రుణాలు మంజూరు చేస్తున్నందున సోలార్ యూనిట్లు, పౌల్ట్రీ, ఫిష్ యూనిట్లు మంజూరు చేసి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. ఇంతేగాక రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ లాంటి పథకాలు అమలు చేయడం జరుగుతుందని గుర్తుచేశారు. కోయం బత్తూరులో మహిళా సంఘాలకు అమలు చేస్తున్న కార్యక్రమాలపై ఆసక్తిగల జిల్లా మహిళా సంఘాల మహిళలను ఎంపిక చేసి శిక్షణ ఇప్పించేందుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని మహిళా సంఘాలు వివిధ రకాల వ్యాపారాలు నిర్వహించి ఆర్థికంగా అభివృద్ధి చెంది రాష్ట్రంలో రోల్ మోడల్ గా నిలువాలని ఆకాంక్షించారు. ఈ భవన నిర్మాణాన్ని సెప్టెంబర్ మాసం వరకు పూర్తి చేయడం జరుగుతుందని, కార్పొరేట్ స్థాయిలో భవనాన్ని నిర్మించి ఇందులో అన్ని సదుపాయాలతో పాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా సంఘాల కోసం ఒక ఎకరం 15 గుంటల స్థలంలో రూ.5 కోట్ల వ్యాయంతో నూతన భవన నిర్మాణం చేపట్టడం సంతోషదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సోలార్ యూనిట్లు అందించి ఆదాయం సమకూర్చనున్నందున మహిళలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. తమ ఇళ్లలో వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేసి విక్రయించుకునే విధంగా కాటేజ్ ఇండస్ట్రీలను ఏర్పాటు చేయాలని, మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాల ద్వారా పెద్ద పెద్ద వ్యాపారాలు నిర్వహించాలని, ఇందుకు బ్యాంకర్లు మహిళా సంఘాలకు సబ్సిడీతో కూడిన రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. సోలార్ యూనిట్లుతొ పాటు గొర్రెలు, కోళ్లు, ఫిష్ యూనిట్లు నెలకొల్పుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమాలతో పాటు రోజు వారి కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా మహిళా సంఘం భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నరసింహారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, పంచాయతీరాజ్ ఈ ఈ దామోదర్ రావు, జిల్లా మహిళా సమ

వ్యవసాయ భూములకు సంగంబండ రిజర్వాయర్ నీరు అందించాలి

సానుకూలంగా స్పందించిన ఎంపీ డీకే అరుణ

ఎంపి డికె అరుణకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మక్తల్ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త: మక్తల్ కేంద్రంలో174 సర్వే నం. వ్యవసాయ భూమి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జగ్గలి తాయప్ప ఆధ్వర్యంలో 174సర్వే నం (ఒంపుగడ్డ)లో గల 320 ఎకరాల కు సంబంధించిన భూములకు సాగు నీరు అందివ్వాలని ఎంపీడికే అరుణమ్మకు వినతిపత్రం అందివ్వడం జరిగింది. సంగంబండ రిజర్వాయర్ ద్వారా 174 వ్యవసాయ భూముల్లో అనాదిగా ఉన్నటువంటి నావి పూడికను తీసి ఆ నావి ద్వారా వ్యవసాయ భూములకు సాగునీరు అందివ్వాలని ఆ భూములపై ఆధారపడి వ్యవసాయం చేస్తూ జీవిస్తున్న 1200 మంది దళిత సామాజిక వర్గ కుటుంబాల రైతులకు మేలు కలుగుతుంది అని ఎంపీ డీకే అరుణమ్మకు కులంకుశంగా వివరించడం జరిగింది. ఆ భూములు పక్కనే ఉన్న రిజర్వాయర్ బ్యాక్ వాటర్ లోతట్టు నావి మొత్తం పూడికతో ఉంది అని దానిలో రైతులు బోర్ మోటార్ ఏర్పాటు చేసుకొని భూములకు పైప్ లైన్ వేసుకోవడానికి వెసులుబాటు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు,సారాయి హనుమంతు తదితరులు ఉన్నారు.

నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నూతన భవణం శంకుస్థాపన చేస్తున్న మేఘా రెడ్డి

వనపర్తి ప్రతినిధి జనవరి 23 ప్రభాతవార్త : పెద్దమందడి మండలం చిన్నమందడి గ్రామంలో రెడ్డి సేవా సంఘం నూతన భవణ నిర్మాణానికి గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శంకుస్థాపన చేశారు. సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అందుకు స్పందించిన ఎమ్మెల్యే గ్రామాభివృద్ధికి తాను ఎల్లవేళల సహకరిస్తానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామం మాజీ సర్పంచ్ సూర్య చంద్రారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, మాజీ జెడ్పిటిసి కొమ్ము వెంకటస్వామి, వెంకటయ్య యాదవ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో పాల్గొన్న జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు

గ్రామ సభలో ప్రజలతో మాట్లాడుతున్న ఎస్పీ శ్రీనివాస్

గద్వాల,జనవరి 23 ప్రభాతవార్త : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం గద్వాల్ మండలం వీరాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామ సభకు జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు, హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన సంక్షేమ పథకాల ఆర్హత జాబిత, తదితర వివరాలను పరిశీలించి ప్రజలతో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా సంబంధిత అధికారులు కృషి చెయ్యడం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ఏడిఎ సంగీత మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి విజ్ఞప్తిలు/ అభ్యంత రాలు ఉన్న సంబంధిత వ్యవసాయ, రెవిన్యూ, గ్రామ పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని తెలియజేశారు. అనంతరం పోలీస్ బందోబస్తును పరిశీలించి ఏలాంటి అవాం ఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన గ్రామంలో సమస్య తలెత్తితే వెంటనే హాజరు కావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, పోలీస్ సిబ్బం ది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టడమే ప్రధాన లక్ష్యం

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి

గద్వాల,జనవరి 23 ప్రభాతవార్త : బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనతో పాటు బాల్య వివాహాలను అరికట్టడమే లక్ష్యంగా సీడబ్ల్యూసీ, ఎన్జిఓ లు, పిఎల్వి సభ్యులందరూ కృషిచేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితాదేవి పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రం గద్వాలలోని కోర్టు ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన నాలుగు రోజుల ఓరియెంటేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా సీడబ్ల్యూసీ సభ్యులతో పాటు ఎన్జిఓలు, పారాలీగల్ వాలంటరీలకు బాలల హక్కులపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ బడి బయటి పిల్లలు, వీధిబాలలు ఎక్కడైనా ఉంటే గుర్తించి కాపాడుదామన్నారు. అదేవిధంగా ఫోక్సో కేసులకు సంబంధించి చట్టాలపై న్యాయమూర్తి అవగాహన కల్పించారు. డిడబ్ల్యూఓ సునంద, ఏజిపి వరలక్ష్మి, ఏజిపి రాజేందర్, ఓఎమ్ఐ ఎఫ్ కో ఆర్డినేటర్ అనురాధ, కోర్టు సూపర్ డెంట్ శోభ, న్యాయ వాదులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్‌లో ముమ్మరంగా గ్రామసభలు

- పదోవార్డు గ్రామసభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్

గ్రామసభలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్

భూత్పూర్,జనవరి 23,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వంగతమూడ్రోజులుగా నిర్వహిస్తు న్న గ్రామసభలు భూత్పూర్ మండలంలోని గామాలు, మున్సిపల్ పట్టణంలోని పలు వార్డులలో ముమ్మరంగా సాగుతున్నాయి. మూడో రోజు గురువారం భూత్పూర్ పట్టణ కేంద్రంలోని పదోవార్డులో నిర్వహించిన గ్రామసభలో భూత్పూర్ పట్టణమున్సిపల్‌చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ పాల్గొని ప్రసం గించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.సంక్షేమ పథకాలలో అర్హులైన వారు మాత్రమే లబ్దిదారులుగా ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను అంచెలంచెలుగా అమలు చేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు లిక్కినవీన్‌గౌడ్,మండల ప్రధానకార్యదర్శి లిక్కివిజయ్‌గౌడ్ నాయకులు బోరింగ్ నర్సింహులు,గడ్డం ఎల్లప్పతో పాటు బీఆర్ఎస్ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళిధర్‌గౌడ్,గడ్డం యాదయ్య,సత్తూర్ తిరుపతయ్యగౌడ్, పులగుర్ల మల్లేష్ పాల్గొన్నారు.

గ్రామ సభలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా బందోబస్తు ఏర్పాట్లు

పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

బందోబస్తు ఏర్పాట్లను వివరిస్తున్న జిల్లా ఎస్పీ

వనపర్తి క్రైమ్ జనవరి 23 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో గురువారం రోజు వనపర్తి జిల్లా రావుల గిరిధర్ జిల్లా కేంద్రంలోని 25వవార్డు,ఎన్టీఆర్ కాలనీ, 27వ వార్డు,సాయినగర్‌కాలనీ,29వ వార్డు,ఆర్టీసీకాలనీలో గ్రామ,వార్డుసభల్లో పలు గ్రామసభలు సందర్శించి పాల్గొని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్థానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఎస్పీ స్థానిక బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులతో మాట్లాడుతూ వనపర్తి పరిధిలోని గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీసు అధికారులకు సిబ్బందికి సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు.ఈకార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, శివకుమార్, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

రొడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భూత్పూర్,జనవరి 23,ప్రభాతవార్త : రొడ్డు ప్రమాదంలో వ్యక్తి చెందిన సంఘటన భూత్పూర్ మండలం కొత్తమొల్గరలో బుధవారం రాత్రి చోటుచేసుకుంది.పోలీస్ ఎస్సై కథనం ప్రకారం కొత్తమొల్గరకు చెందిన లింగాల తిరుపతయ్య(40) బుధవారం రాత్రి రొడ్డుపై కొత్తమొల్గరకు నడిచి వస్తుండగా నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్ వైపు వెళ్లున్న మోటార్‌బైక్ ఢీకొట్టగా తిరుపతయ్య తలకు బలమైన గాయాలు అయ్యాయి. పరిస్థితి విషమించడంతో తిరుపతయ్యను అంబులెన్స్ ద్వారా జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్ల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం తిరుపతయ్యను హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు.చికిత్స పొందుతూ తిరుపతయ్య గురువారం మధ్యాహ్నం మృతి చెందాడని భూత్పూర్ పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.మృతుడి తల్లి లింగాల నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్న ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో అభివృద్ధి చేసుకుందాం

అధికార పార్టీ ఎమ్మెల్యే, హాజరు కాకపోవడం బాధాకరం

అధికార పార్టీ నాయకులు ఫోటో కాల్ పాటించడం లేదు

పాలమూరు ఎంపీ. డీకే అరుణ

అమరచింతలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ

అమరచింత జనవరి 23 ప్రభాతవార్త : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో మున్సిపాలిటీ తో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని పాలమూరు ఎంపీ డీకే అరుణ కోరారు. గురువారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో అమృత్ 2 పథకం ద్వారా 13 కోట్ల నిధులతో 11 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి ఎంపీ, డీకే అరుణ ప్రత్యేక పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాలమూరు ఎంపీ, డీకే అరుణ మాట్లాడుతూ, అమరచింత మున్సిపల్ కేంద్రంలోని 13 కోట్ల నిధులతో 11 లక్షల లీటర్ల వాటర్ ట్యాంక్ ద్వారా 980 మందికి మంచినీటిని అందిస్తున్నామని ఆమె అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పథకాల పేరుతో ప్రజల మధ్య తగాదాలు సృష్టించి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆమె విమర్శించారు. మఖ్తల్ నియోజకవర్గం అధికార పార్టీ నాయకులు ప్రభుత్వ నిర్వహించే కార్యక్రమాలకు పాలమూరు ఎంపీనీ పిలువకుండా అధికార పార్టీ నాయకులకు ప్రోటోకాల్ తెలియదా అని ఆమె ప్రశ్నించారు. అలాగే అమరచింతలో శంకుస్థాపనకి ఎమ్మెల్యే, హాజరు కాకపోవడం బాధాకరమని ఆమె అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాజ్ పథకం ద్వారా ఇండ్లు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం 2 లక్షల నిధులు ఇస్తుందని ఆమె అన్నారు. అలాగే రాష్ట్రంలో గ్రామపంచాయతీ, అంగన్వాడి, మహిళా సంఘ, సీసీ రోడ్లు కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి జరుగుతుందని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ఎరువులు కిసాన్ సమన్ చిరు వ్యాపారస్తులకు ముద్ర పథకం ద్వారా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని ఆమె తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని కుట్ర పన్నుతుందని కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అడ్డుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెప్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్ మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు లక్ష్మి ఉష లావణ్య, రాజ్ కుమార్, సింధుజ, తహశీల్దార్ రవికుమార్, వీరితోపాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మెరువ రాజు, నరాల నారాయణ ,మరాటి అశోక్ కుమార్ ,క్యామ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పాలమూరు ఎంపీ డీకే అరుణకు చెరుకు రైతులు వినతి పత్రం

కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం చెరుకు రైతులను నష్టపరిచే కేంద్ర ప్రభుత్వా రికవరీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం అమరచింత మండల కేంద్రంలోని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో పాలమూరు ఎంపీ, డీకే అరుణ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా కృష్ణవేణి చేరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న మాట్లాడుతూ, కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం చెరుకు రైతుల ను రికవరీ పేరుతో చెరుకు రైతులను మోసం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం రికవరీ విధానాన్ని వెంటనే పాలమూరు ఎంపీ, డీకే అరుణ పార్లమెంటులో మాట్లాడి చెరుకు రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. అలాగే చెరుకు రైతులకు గిట్టుబాటు ధర టన్నుకు 6000 ఇవ్వాలని చెరుకు రైతులకు సబ్సిడీ కింద డ్రిప్పు పరికరాలు ప్రభుత్వం నుండి సరఫరా చేయాలని చెరుకు రైతు తన పంట రవాణా సమయంలో ఆర్టిఓ పోలీసుల నుండి ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వాసారెడ్డి ,వెంకటేశ్వరరెడ్డి ,నారాయణ, రంగారెడ్డి, భగవంతు రెడ్డి, శ్రీకాంత్ ,నరసింహ ,శ్రీనివాసులు ,తిప్పన్న తదితరులు ఉన్నారు.

అర్హులందరికీ పథకాలు వర్తింపచేయాలి

నయవంచనకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం: వార్డు కౌన్సిలర్ వాకిటి శ్రీధర్

సభలో మాట్లాడుతున్న వాకిటి శ్రీధర్

వనపర్తి క్రైమ్ జనవరి 23 ప్రభాతవార్త:కాంగ్రెస్ ప్రభుత్వం వార్డు సభలు పేరుతో కాలయాపన చేస్తున్నారని స్థానిక వార్డు కౌన్సిలర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ పేర్కొన్నారు. గురువారం 30వ వార్డులో ఏర్పాటుచేసిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు వార్డు సభల గురించి సమాచారం అందించడం లో అధికారుల పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం ప్రజాపాలనలో వార్డు సభకు అధ్యక్షత వహించిన వాకిటి శ్రీధర్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చడంలో విఫలమైందని దుయ్యబట్టారు. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కొరకు ఇప్పటికే మూడు సార్లు దరఖాస్తు తీసుకున్నారన్నారని గుర్తు చేశారు. మళ్లీ కొత్తగా వార్డు సబల పేరుతో కొత్త నాటకానికి తెర లేపారన్నారు.అర్హులందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు, పింఛన్లు ఇవ్వాలని, లేని ఎడల ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల గతంలో నిర్వహించినటువంటి సర్వేలో దరఖాస్తుదారుల ఎంపికలో అధికారుల నిర్లక్ష్యం వల్ల వార్డ్ ప్రజలను సంప్రదించకుండానే అర్హులు కారని జాబితా తయారు చేశారని ప్రభుత్వ పథకాలకు 152 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 40 మందిని మాత్రమే ఎంపిక చేశారని అసలైన పేద బడుగు బలహీన వర్గాలను విస్మరించారని సాక్ష్యంతో సహా గ్రామసభలో అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని పేద ప్రజల ఆర్తిని అభ్యర్థించాలని కోరారు. వార్డు సబల సమాచారాన్ని ప్రజలకు చేరవేయడంలో మున్సిపల్ కమిషనర్ పూర్తిగా విఫలమయ్యారని గతంలో ప్రతి వార్డులో ప్రజలందరికీ సమాచారం అందించడానికి మైకు ద్వారా ప్రచారం చేసి గ్రామసభకు రావాలని వార్డు సభకు రావాలని ఆహ్వానించేవారని గుర్తు చేశారు. మున్సిపల్ కమిషనర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లిన కమిషనర్ పట్టించుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు చేసుకోలేని ప్రజలకు అన్యాయం జరిగితే కమిషనర్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్‌తో పాటు వార్డు అధికారి అరుణ్ కుమార్, అశోక్ కుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎండీ ముక్తదార్, తిరుపతయ్య, లక్ష్మి, హిమబిందు, మురళి, రమన, శివాజీ, సభ్యులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నిర్మూలిద్దాం, మహిళా సాధికారతను సాధిద్దాం

రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్

విలేకరులతో మాట్లాడుతున్న ఆర్‌డిఎస్ సంగం నాయకులు

గద్వాల,జనవరి23 ప్రభాతవార్త: బాల్య వివాహాలను నిర్మూలించి, మహిళా సాధికారను సాధించాలని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. ఆమె మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా బాల్య వివాహరహిత దేశంగా మార్చడానికి నీతి ఆయోగ్, ఆఫ్ వాలంటరీ యాక్షన్ ఏవి ఏ సంయుక్తంగా సహకరిస్తాయని నీతి ఆయోగ్ తెలిపింది. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ యాక్షన్ వారు సంయుక్తంగా దేశంలోని 416 రాష్ట్రాల్లో 250కి పైగా ఎన్జీఓల కూటమి జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్‌లో భాగస్వామ్యులు నీతి ఆయోగ్ దేశంలోని 12 రాష్ట్రాలలో 73 జిల్లాల్లో పిల్లల యొక్క విద్య, సాధికారత, రక్షణ కోసం అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ యాక్షన్‌తో కలిసి పని చేస్తుందన్నారు. బలహీనమైన, బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి విద్య, నైపుణ్యాభివృద్ధి అవకాశాలను అందించుటకు కృషి చేస్తున్నాయాన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించాలన్నారు. అంగన్వాడీ వర్కర్ల సామర్థ్యాన్ని పెంపొందించడం ద్వారా పిల్లల రక్షణ కమిటీలను బలోపేతం చేయవచ్చు అన్నారు. దేశంలోని పిల్లల రక్షణ వ్యవస్థను పెద్ద ఎత్తున వృద్ధి చేయుటకు కృషి చేస్తుందన్నారు. నీతి ఆయోగ్, అసోసియేషన్ ఫర్ వాలంటరీ యాక్షన్ సంయుక్తంగా పరస్పర సహకారంతో తీవ్ర దుర్బలమైన ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతంలోని పిల్లలకు రక్షణ సాధికారత విద్య కల్పించాలని ప్రణాళికలు రూపొందించుకున్నామని అన్నారు. ఒక సంవత్సరంలో దేశంలోని 14 బ్లాకుల లోని 15 వేల గ్రామాలను చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ గ్రామపంచాయతీలుగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము అన్నారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ, అసోసియేషన్ ఆఫ్ వాలంటరీ యాక్షన్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమి సహకారంతో జిల్లా జోగులాంబ గద్వాల జిల్లాలో చిన్నారులను బాల కార్మిక వ్యవస్థ నుండి, పిల్లల దోపిడీ వెట్టి చాకిరి నుండి, బాల్య వివాహాల నుండి పిల్లల అక్రమ రవాణా నుండి, పిల్లలపై లైంగిక వేధింపుల నుండి విముక్తి కల్పించుటకు కృషి చేస్తున్నామని అన్నారు.మండల స్థాయి, గ్రామస్థాయిలో జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ భాగస్వాములు తీవ్ర దుర్బలమైన కుటుంబాలను గుర్తించడానికి జిల్లా యంత్రాంగం, ప్రభుత్వంతో పరస్పర సహకారం కుదుర్చుకున్నారు, డెటా బేస్ ద్వారా ప్రతి బాల బాలిక/ తీవదుర్బలమైన కుటుంబ పరిస్థితి పురోగతిని తెలుసుకుంటారని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బచ్పన్ బచావో ఆందోళన సంస్థ జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కొమ్మ చంద్రశేఖర్, సోషల్ మొబిలైజర్స్ ధనలక్ష్మి, వడ్డేలత, విద్యుల్లత, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

అర్హత కలిగినవారందరికీ సంక్షేమ పథకాలు రావాల్సిందే

అభివృద్ధి, సంక్షేమంపై మాట్లాడే అర్హత బీఆర్ఎస్‌కు లేదు: గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి

మాట్లాడుతున్న్ సీనియర్ నాయకులు గుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి

బాలానగర్,జనవరి23 ప్రభాతవార్త:బాలానగర్ మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన సంక్షేమ పథకాల అమలులో భాగంగా నిర్వహించిన గ్రామసభలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుమ్మల్ల వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డు మంజూరులో ఏ ఒక్క వ్యక్తికి అన్యాయం జరగకుండా అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరైయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులదేనని స్పష్టం చేసారు. ఇప్పటికీ కూడా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పెంకుటిళ్లు, రేకుల ఇళ్లు, గుడిసెలు కన్పిస్తున్నాయని చెప్పారు. వీరిలో కొంత మంది ఇళ్లు లేకపోగా, మరికొంత మందికి రేషన్ కార్డులు లేవని, ఇంకొంత మందికి ఇళ్లూ, రేషన్ కార్డులు రెండూ కూడా లేవని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికీ రేషన్ కార్డును కూడా అందించాలన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం తీసుకోవడానికి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో లబ్ది పొందడా నికి ప్రాతిపదికగా ఉంటోందని గుర్తు చేసారు. ఈ కారణంగానే అర్హత కలిగిన పేద కుటుంబాలకు రేషన్ కార్డు రాకపోతే వారు అన్ని విధాలుగా నష్టపోయే అవకాశం ఉంటుందని వివరించారు. అందుకే అర్హత కలిగిన పేదల్లో ఏ ఒక్కరికి కార్డు రాకపోయినా తాను సహించ నని పేర్కొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గ్రామ సభలలో ముందుండి అర్హత కలిగిన వారందరి పేర్లు జాబితాలలో రాయించాలని సూచించారు.

పథకాల అమలు నిరంతర ప్రక్రియ : తాహసీల్దార్ మహేష్ గౌడ్

మాట్లాడుతున్న తహసీల్దార్ మహేష్‌గౌడ్

మద్దూర్, జనవరి 23 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియని మండల తాహసీ ల్దార్ మహేష్‌గౌడ్ అన్నారు. గురువారం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయావరణంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆహార భద్రత (రేషన్ కార్డు) ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు, ఈ పథకాల కింద అరులైన వారిని గుర్తించేందుకు వీలుగా గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని అన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయలు పెట్టుబడి సాయం కింద అందిస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అలాగే, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ.12 వేలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు గ్రామపంచాయతీ కార్యదర్శికి , మండల కేంద్రంలోని అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం నిరంతరంగా దరఖాస్తులు చేసుకుంటుందని అదేవిధంగా అందరికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశేషంగా కృషి చేస్తున్నారని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

అమరచింత జనవరి 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు రేష

మరికల్‌ను అభివృద్ధి చేస్తా ఎంపీ అరుణమ్మ భరోసా

ఎమ్మెల్యే పర్ణిక రెడ్డితో కలిసి పర్యటన

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎంపీ డీకే అరుణ, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి 23 ప్రభాతవార్త : మరికల్ ప్రాంతాన్ని మునుపెన్నడు లేనంతగా అభివృద్ధి చేసే బాధ్యత తనదని మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ భరోసానిచ్చారు. నారాయణపేట జిల్లా మరికల్ మండలంలో పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డితో కలిసి ఆమె పర్యటించారు. మొత్తం రూ. కోటి 88 లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మండల పరిధిలోని వెంకటాపూర్‌లో కోటి 48 లక్షలతో పిఎసిఎస్ గోడౌన్, పెద్ద చింతకుంటలో రూ. 29 లక్షలతో గ్రామ పంచాయతి భవనం, ఇబ్రహీంపట్నంలో రూ. 20 లక్షలతో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

30 న వాహనాల వేలం...

గద్వాల, జనవరి 23 ప్రభాతవార్త : గుర్తింపు లేని 73 ఆబ్నాడెడ్ స్క్రబ్ వాహనాలకు ఈ నెల 30న బహిరంగా వేలం ఉన్నదని, ఆసక్తి గల బిడ్డర్స్ ఎంట్రీ ఫీజు 200/- రూపాయలు చెల్లించి, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాఫీతో వేలంలో పాల్గొనాలన్నారు. బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు తెలిపారు. అందులో గల 73 ద్విచక్ర స్క్రాబ్ వాహనాలను జిల్లా కేంద్రంలోని పోలీస్ సాయుధ దళ కార్యాలయం ఆవరణంలో ఉంచడం జరిగిందని, వేలంలో పాల్గొనదల్చిన వారు ముందు రోజు అనగా 29న వేలం వేసే వాహనాలను చూసుకునేందుకు వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనదల్చిన వారు 200/- రూపాయల ఎంట్రీ ఫీజు చెల్లించి ఆధార్ కార్డు, జిరాక్స్ సమర్పించి బహిరంగ వేలం లో పాల్గొనాలన్నారు. ఇతర వివరాలకు సాయుధ దళ డి.ఎస్పీ నరేందర్‌రావు ని సంప్రదించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. వివరాలకు 8712670280 లేదా 8712670281 ను సంప్రదించగలరు.

నేటి యువత సుభాష్ చంద్ర బోస్ చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణి స్త్రీలకు, రోగులకు పండ్ల పంపిణీ

కల్వకుర్తి, జనవరి23 ప్రభాతవార్త: నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా పరాక్రమ్ దివస్‌ను స్వామివివేకానంద సేవ బృందం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, డయాలసిస్ బాధితులకు, అనారోగ్యాలకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ శివరాం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ యువత సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా అనారోగ్యాలకు సేవ కార్యక్రమాలు చేయడం అభినందనీయం, నేటి యువత సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకోవాలి అని కోరారు. నాయకులు దుర్గాప్రసాద్, సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్, సేవా బృందం సభ్యులు హర్షిత్, లక్ష్మినరసింహా, అజయ్, గౌతమ్, ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలో ఘర్షణ వాతావరణం

జాబితాలో నిరుపేదల పేర్లు లేవని ప్రతిపక్షాల నిలదీత

అధికారులను ప్రశ్నిస్తున్న మాజీ ఎంపిపి నర్సింలు

రాజాపూర్, జనవరి 23 ప్రభాతవార్త: రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో గురువారం నిర్వహించిన గ్రామసభలో ఘర్షణ వాతావరణం నెలకొని రసభాసగా కొనసాగుతోంది. గ్రామపంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్, ఎంపీడీవో మచందర్, లబ్ధిదారుల పేర్లు చదివి వివరిస్తుండగా ఎన్నిసార్లు సర్వే చేస్తారు. జాబితాలో మరికొందరి నిరుపేదల పేర్లు లేవని వారి పేర్లను ఎంపిక చేయాలని అర్హులైన లబ్ధిదారులందరికీ ఈ పథకాలు ఈనెల 26వ తేదీన ఇస్తారని ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించడంతో పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏం చేశారని అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు అనడంతో కాసేపు గ్రామసభలో ఇరు పార్టీల నాయకుల మధ్య ఘర్షణ వాతావరణం రసాభాస నెలకొంది. ఎంపీడీవో మచ్చేందర్, మండల ప్రత్యేక అధికారి ఇందిర, పోలీసులు, కలగజేసుకొని ఇరువురిని శాంతింపచేశారు. కొద్దిసేపటి తర్వాత మళ్లీ గ్రామ సభ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొంటున్నారు.

ఇండ్ల జాబితా ఎంపికపై కలెక్టర్‌కు ఫిర్యాదు

అసలైన పేదలకు ఇల్లు మంజూరు చేయాలి

నారాయణపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త : దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామంలో అర్హులైన పేదలకు ఇళ్ల జాబితాలో పేర్లు రాకపోవడంతో కలెక్టర్ కార్యాలయం ముందు వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి కలెక్టర్ ఏవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పరిపాలన పేరుతో గ్రామాల్లో అర్హులను గుర్తించే పేరుతో నిర్వహించిన సర్వేలో అసలైన అర్హులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. క్యాతన్‌పల్లి గ్రామంలో పూరి గుడిసెలు, భారీ వర్షాలకు కూలిన ఇళ్ల లబ్ధిదారులను అర్హుల జాబితాలో రాలేదని అన్నారు. నాయకులు చెప్పిన వారి పేర్లు వచ్చేవిధంగా సర్వే చేసిన గ్రామ కార్యదర్శి తప్పుడు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందించి క్యాతన్ పల్లి గ్రామంలో రీ సర్వే నిర్వహించి అసలైన పేదలకు ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్, రాజు, జుట్టు, లాలప్ప, కిష్టప్ప, కాశప్ప, నర్సిములు, బన్ని, ఎస్ఎఫ్ఐ నాయకులు అశోక్ తదితరులు ఉన్నారు.

కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకులలో ఉద్యోగ దరఖాస్తులకు ఆహ్వానం

కల్వకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్ధతిన ఇంగ్లీష్ మీడియంలో బోధించుటకు పిజిటి బయోసైన్స్, టీజీటీ సైన్స్ పోస్టులకు అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ కిరణ్మయి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పీజీటీ బయోసైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టులో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత పొంది బీఈడీ పూర్తి చేసిన మహిళా అభ్యర్థులు అర్హులని తెలిపారు. టీజీటీ సైన్స్ పోస్టుకు సంబంధిత సబ్జెక్టు డిగ్రీతో పాటు బీఈడీ పూర్తిచేసి టెట్ పరీక్ష పాసైన మహిళా అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. పూర్తి అర్హత ఆసక్తి కలిగిన నిరుద్యోగ మహిళ అభ్యర్థినిలు ఈ నెల 30వ తేదీ లోపు కల్వకుర్తి మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7331170833 , 9666959372 ఫోన్ నెంబర్లపై సంప్రదించగలరని ఈ సందర్భంగా ఆమె కోరారు.

నేతాజీ ఆశయ సాధనలో ముందుకు సాగుదాం

ఊర్కొండ, జనవరి 23 ప్రభాతవార్త: భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైన శైలిలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నేతాజీ సుభాష్ చంద్రబోసు కీలక పాత్ర పోషించారని ఊర్కొండ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గుంజ ఆదినారాయణ పేర్కొన్నారు. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని ఊర్కొండ మండల కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి మార్గంలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని, స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ చంద్రబోసు చెరిగిపోని ముద్ర వేసుకున్నారన్నారు. సుభాష్‌చంద్రబోస్ అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరిరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. మహాత్మాగాంధీ అహింస ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించదని నమ్మిన సుభాష్‌చంద్రబోసు ఆయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చని నమ్మి ఆ ఆచరణను అమలులో పెట్టిన మహానీయుడని ఆయన అని కొనియాడారు. నేతాజీ ప్రదర్శించిన సహసాన్ని, త్యాగ నిరితిని స్మరించుకున్నారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం సభ్యులు, నాయకులు తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి

వి రజని కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ

వనపర్తి క్రైమ్ జనవరి 23 ప్రభాతవార్త : విద్యార్థులు చదువుతోపాటు చట్టాలపైన అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి.రజని అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనంలోనే దేశభక్తి, సమాజం పట్ల అవగాహనతో ముందడుగు వేయాలని సూచించారు. బాలల కోసం ఉద్దేశించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మైనర్ పిల్లలకు వివాహాలు చేయడం నేరమని చెప్పారు. మైనర్లు వాహనాలు నడపరాదని చెప్పారు. చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన శిక్షలు ఉంటాయని అన్నారు. అందరూ సమానులే అని వివరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి ఉత్తరయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ దేగల కృష్ణయ్య, కళాశాల ప్రధానాచార్యులు శ్రీధర్, అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : దళారులను నమ్మొద్దు

ఎక్సైజ్, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

ఎక్సైజ్, సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

పాన్‌గల్ జనవరి 23 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రకటించినట్టుగానే ప్రతి అర్హునికి పథకాలు చేరాలనేదే ప్రభుత్వ ధ్యేయమని ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు అన్నారు. పథకాల అమలులో భాగంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన గ్రామసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో సెంటు భూమి లేని పేదలందరిని అర్హులుగా గుర్తించాలని సూచించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పై అధికారులతో మాట్లాడుతూ కొంతమంది కూలీలు ఎక్కువ కూలీ వస్తుందని ఉపాధి హామీ పనిలో కాకుండా బయట పనికి పోవచ్చని అంతమాత్రాన వారిని అనర్హులుగా చెప్పలేమని చెప్పారు. అందువల్ల ఉపాధి హామీలో కూలీ, జాబ్ కార్డుకు సంబంధం లేకుండా సెంటు భూమి లేని కూలీ లకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులుగా గుర్తించాలని ఆదేశించారు. ఇతరుల దుష్ప్రచారాలను నమ్మవద్దని, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రేషన్ కార్డులు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ మంజూరు చేయడం జరుగుతుందనీ తెలియజేశారు. పిల్లలను బాగా చదివించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే మంచి వసతులు, నాణ్యమైన విద్యా అందించడం జరుగుతుంది కాబట్టి ప్రైవేట్ పాఠశాలలకు పంపించి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. పౌష్టికాహారంతో పాటు కనీస వ్యాయామం చేసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

లబ్ధిదారులను గుర్తించడమే గ్రామసభల ముఖ్య ఉద్దేశం జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

అర్హులైన లబ్ధిదారులు అందరినీ గుర్తించడమే గ్రామ సభ ముఖ్య ఉద్దేశ్యమని, గ్రామ సభ అనేది చాలా బలమైన వేదిక అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాన్ గల్ గ్రామంలో ఇటీవల చేసిన రైతు రుణమాఫీ లో 658 మంది రైతులకు 5.30 కోట్ల రుణమాఫీ జరిగినట్లు తెలిపారు. రైతు భరోసా కింద 25 ఎకరాల భూమిని వ్యవసాయ యోగ్యత లేని భూమి గా గుర్తించినట్లు తెలియజేశారు. అనంతరం 60 మంది కళ్యాణ లక్ష్మి రెండు షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఆర్డీఓ సుబ్రమణ్యం, ప్రత్యేక అధికారి ఉమాదేవి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్ తహశీల్దార్, ఎంపీడీఓ, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిబంధన ప్రకారం ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు ఇవ్వాలి : ఎంపిడిఓ మోహన్‌లాల్

ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త: ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి పథకాలు, జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తులు ఇవ్వాలని ఎంపిడిఓ మోహన్ లాల్ కోరారు. ప్రజా పాలన గ్రామసభల్లో భాగంగా గురువారం మండలంలోని మొల్గర, లక్ష్మాపూర్, పెద్దాపూర్, కంసానిపల్లి తాండ, లత్తిపూర్, పెనిమిళ్ళ, సి.బి తండా, తిప్పాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామసభల పర్యవేక్షణలో భాగంగా మొల్గర, లక్ష్మాపూర్ గ్రామంలో పాల్గొన్న ఎంపీడీఓ మోహన్‌లాల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు వర్తిస్తాయని లిస్టులో పేరు లేకపోయినప్పటికీ కొత్తగా దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని లబ్ధిదారులు ఎవరు నిరాశ చెందుతుందని అన్నారు. పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో విడుదల చేస్తున్నామన్నారు. అర్హులై ఉండి పేరు రాకపోతే మళ్లీ దరఖాస్తు చేసుకుంటే పరిశీలిస్తామని తెలిపారు. గ్రామ సభలు విజయవంతం చేయడానికి టీం లీడర్లుగా మండల ప్రత్యేక అధికారి చందునాయక్, ఎంపీడీఓ మోహన్‌లాల్, తహసీల్దార్ ప్రమీల, మండల పంచాయతీ అధికారి నారాయణ, మండల వ్యవసాయ అధికారి రమేష్, ఉప తహసీల్దార్ కేశవ్, ఎపిఓ సుదర్శన్ గౌడ్‌లు పర్యవేక్షించగా గ్రామసభల నిర్వహణ అధికారులుగా మండల విస్తీర్ణ అధికారిణి రాగ సంధ్య, ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఉమాపతి చారి, సుఖ జీవన్ , సింగోటం, కుర్మారెడ్డి, సత్యనారాయణ, రాజు, రెవెన్యూ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం నాయక్, శంకర్, సిరియాల, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నేడు.. ప్రజా పాలన గ్రామసభలు నేడు శుక్రవారం మండలంలోని గువ్వలోని పల్లి, దేవదారి కుంట తండాలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మోహన్ లాల్ తెలిపారు. గ్రామసభలు విజయవంతం చేసేందుకు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

ఉన్నవారికే అన్ని పథకాలు అంటూ అధికారులకు ఫిర్యాదులు

గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ తాహసీల్దార్ నందిని

ఇటిక్యాల, జనవరి 23 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26నుండి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాలు రైతు భరోసా. ఇందిరమ్మ ఇండ్లు. కొత్త రేషన్ కార్డులు. భూమి లేని నిరుపేద కూలీలు జాబు కార్డు కలిగి 20 రోజులపాటు ఉపాధి కూలి పని చేసిన మహిళలకు ఏడాదికి రూ. 12 వేలు అందించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పై పథకాలకు గ్రామాలలో ఎంపిక కాబడిన లబ్ధిదారుల జాబితా గ్రామసభలో చదివి వినిపించేందుకు గ్రామ సభలు నిర్వహిస్తుండగా గురువారం మూడవరోజు మండలంలోని 7 గ్రామాలలో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఉదండాపురం గ్రామంలో డిప్యూటీ తాహసిల్దార్ నందిని. నక్కలపల్లి లో తాహసిల్దార్ నరేందర్. ఎర్రవల్లిలో ఎంపీడీవో మహమ్మద్ అజార్ మొహియుద్దీన్, పెకుపల్లిలో ఎర్రవల్లి మండల తాహసిల్దార్ నరేష్, బుడ్డారెడ్డిపల్లి గ్రామంలో సూపర్డెంట్ జయరామయ్య, శనగపల్లిలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్, ధర్మవరం గ్రామంలో ఆర్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద లబ్ధిదారుల గుర్తింపు జాబితాను గ్రామసభలో అధికారులు చదివి వినిపిస్తుండగా అన్ని గ్రామాలలో పై పథకాలు అన్నీ ఉన్న వారికే జాబితాలో పేర్లు ఉన్నాయని నిజమైన అర్హత ఉన్న వారి పేర్లు లేవని ఎక్కడికక్కడ గ్రామాలలో అధికారుల ముందు ప్రజలు ప్రశ్నిస్తుండగా అర్హత ఉంటే ఈరోజు రేపు పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులు చేసుకోవాలని చెప్పడంతో పై పథకాల కోసం ప్రతి గ్రామం నుండి వందలాదిగా దరఖాస్తులు చేసుకుంటున్నారు. గ్రామ సభల నేపథ్యంలో ప్రజలు గ్రామాలలో గల జిరాక్స్ సెంటర్లకు పరుగెత్తుతున్నారు.. ఆర్ఐ మదన్ మోహన్, పంచాయతీ కార్యదర్శులు వెంకట్ నారాయణ, కౌసల్య, అంగన్వాడి టీచర్లు, ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షణ, భద్రత, పోలీస్ బాధ్యత : డీఎస్పీ నల్లపు లింగయ్య

నారాయణపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త : ప్రజల రక్షణ, భద్రత, పోలీస్ బాధ్యతయని డీఎస్పీ నల్లపు లింగయ్య అన్నారు. నేరాల నియంత్రణకే కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) ప్రోగ్రాంజిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు గురువారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని బాహర్ పేటలో డీఎస్పీ ఎన్.లింగయ్య ఆధ్వర్యంలో మొత్తం 70 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి 160 ఇళ్లను సోదా చేసి, వాహనాల పాత్రలను, ఆధార్ కార్డులను తనిఖీ చేసి ఎవరైనా కొత్త వ్యక్తులు షెల్టర్ తీసుకుంటున్నారా అని మరియు సరైన పత్రాలు లేని, నెంబర్ ప్లేట్ లేని వాహనాలను తనిఖీ చేయడం జరిగిందని సరైన పత్రాలు లేనటువంటి 35 ద్విచక్ర వాహనాలను, 02 ఆటోలను సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత, పోలీస్ బాధ్యత అని, పట్టణ కేంద్రాల్లో, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కాలనీలో యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని, చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. కాలనీల్లో ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని లేదా సమస్యలుంటే డయల్ 100 నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. చాలామంది పట్టణాల నుండి గ్రామాలకు వచ్చి గ్రామాల్లో గంజాయి డ్రగ్స్ అలవాటు చేస్తున్నారని అలాంటి వారిపై నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని యువత వ్యసనాలకు బానిసకారాధని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శివ శంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు, రాజు, ఎఎస్సైలు పోలీస్ కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు, జిల్లా స్పెషల్ పార్టీ పోలీసులతో బాటు తదితరులు ఉన్నారు.

డయలసిస్ సెంటర్ ఏర్పాటు చేసినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

అంబేద్కర్ యువజన సంఘం పోరాట ఫలితంగానే డయాలసిస్ సెంటర్: పృథ్వీరాజ్

మక్తల్ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త: మక్తల్ పట్టణ పరిధిలోని డయాలసిస్ బాధితులు నారాయణ పేట, మహబూబ్ నగర్ వంటి పట్టణాలకు డయాలసిస్ చేసుకోవడానికి వెళ్లే క్రమంలో వారు, వారి కుటుంబ సభ్యులు పడుతున్న ఇబ్బందులను మానసిక కృంగుబాటును అర్థం చేసుకొని శాసనసభ్యులు డా.వాకిటి శ్రీహరి, గౌరవ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర రాజనర్సింహలు మక్తల్ ఆత్మకూరులలో డయాలసిస్ సెంటర్స్ ఏర్పాటు చేశారని ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలు వారికున్న సమస్యల పరిష్కారానికై ఐక్యంగా పోరాటం చేయడం ద్వారా మాత్రమే పరిష్కారం అవుతాయని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మక్తల్ అధ్యక్షులు పృథ్వీరాజ్, ఉపాధ్యక్షులు బండారి వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం క్రియాశీలక సభ్యులు శ్రీహరి తేజ వర్ధన్, గొల్లపల్లి రాజు, రామచందర్, మాలెకట్టి శ్రీనివాసులు, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల టియుడబ్ల్యుజె (ఐజేయు) జర్నలిస్టుల కమిటీ ఎన్నిక

నవాబుపేట, జనవరి 23 ప్రభాతవార్త : నవాబుపేట టివిడబ్ల్యూజె (ఐజేయు) ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గురువారం ఉదయం మండల కేంద్రంలో నిర్వహించిన జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనానికి మండల జర్నలిస్టులతో పాటు జడ్చర్ల నియోజకవర్గం ఐజేయు అధ్యక్షులు రాచాల నరేందర్, ఐజేయు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించుకుని నవాబుపేట టీ డబ్ల్యూజే ఐజేయు, మండల కమిటీని సభ్యులందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల (ఐజేయు) జర్నలిస్టుల అధ్యక్షులుగా నవతెలంగాణ రిపోర్టర్ కొంగల కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా జనం న్యూస్ రిపోర్టర్ శ్రీరామ్ వెంకటేష్, గౌరవ అధ్యక్షులుగా వార్త రిపోర్టర్ కూచూరు శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కన్మన్ కల్ల శేఖర్, గౌరవ సలహాదారునిగా దిశా రిపోర్టర్, కె. యాదిలాల్, జి.కోశాధికారిగా నేటిగళం, జెట్టి రవికుమార్ సహాయ కార్యదర్శిగా బైండ్ల గోపాల్, క్యూ న్యూస్ స్వామి, ఈసీ మెంబర్లుగా ఆకుల సిద్ధప్ప జటావత్ శంకర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షులు కొంగల కృష్ణయ్య మాట్లాడుతూ మండల జర్నలిస్టుల సమస్యలపై కమిటీ మెంబర్ల సమక్షంలో చర్చించి వారికి న్యాయం చేస్తానని కమిటీ నిబంధనలకు కట్టుబడి పని చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్చర్ల నియోజకవర్గ ఐజేయు కమిటీ సభ్యులు అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు మండల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు చెల్లించాలని విద్యార్థుల నిరసన

దేశ నాయకుల విగ్రహాలకు వినతి పత్రాలు

తెలకపల్లి జనవరి 23 ప్రభాతవార్త: ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్ డబ్బులు చెల్లించాలని కోరుతూ గురువారం మండల కేంద్రంలోని ఆర్ జి రెడ్డి జూనియర్ కళాశాల. గోవర్ధన్ రెడ్డి డిగ్రీ కళాశాలల విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి మండల పురవీధుల గుండా నిరసన తెలుపుతూ మండల కేంద్రంలోని దేశ నాయకుల విగ్రహాలకు వినతి పత్రాలు సమర్పించారు ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గత 4సంవత్సరాలుగా ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు చెల్లించకపోవడంతో అధ్యాపకులకు వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థులము కూడా పై చదువులకు వెళ్లలేక చదువులు బందు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకొని విద్యార్థుల పరిస్థితిని గమనించి పెండింగ్ లో ఉన్న నాలుగు సంవత్సరాల పెండింగ్ డబ్బులు చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఇంటర్ డిగ్రీ విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

బాలుర హైస్కూల్‌కి హెచ్ఎం విరాళం

ధన్వాడ, జనవరి 23 ప్రభాతవార్త: ధన్వాడలో కాంప్లెక్స్ సమావేశంలో పాతపల్లి ప్రాథమిక పాఠశాల ఎల్ఎ

అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు..

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రభుత్వం...7.5లక్షల కోట్ల అప్పు చేసిన ఘనత గత పాలకులదని అన్నారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని ప్రగతి వైపు నడుపుతున్న సీఎం రేవంత్ రెడ్డి యావత్ రాష్ట్రం రుణపడిఉందని అన్నారు.10కోట్ల రూపాయలను ఒక్క కుర్మిద్ద గ్రామంలో దుర్వినియోగం చేశారని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. పదేళ్ళలో ఒక్క రేషన్ కార్డు, పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇయ్యలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లు స్థలం ఉన్నవారికి మొదటి ప్రాధాన్యతగా ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఏడాది కాలంలో కల్వకుర్తి నియోజక వర్గానికి 189 కోట్లకు పైగా నిధులను మంజూరు చేయించమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.. కుర్మిద్ద నాయకులు కోరిన పనులకు నిధులను మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు...

గ్రామ అభివృద్ధికి నిధులను మంజూరు చేయాలి :మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్

పాఠశాలకు నిధులు మంజూరు చేయాలని ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డికి మాజీ సర్పంచ్ దామోదర్ గౌడ్ కోరారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కావాలని కోరారు. కుర్మిద్ద నుంచి రాచలపల్లి రోడ్డు మంజూరు చేయాలని కోరారు. గ్రామానికి 90లక్షల సీసీ రోడ్డు మంజూరు చేశారని అభివృద్ధికి మరిన్ని నిధులు జూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ చైర్మన్ మనీలా సంజీవ్ కుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ అశోక్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు పాలేపు కొండల్, రమాకాంత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మాజీ సర్పంచి శేఖర్ గౌడ్, రవి, గ్రామ నాయకులు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లల అభ్యున్నతికి ప్రోత్సహించాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్ జనవరి 23 ప్రభాతవార్త : సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. కేంద్ర ప్రభుత్వం బాలికల అభ్యున్నతికి "బేటి బచావో బేటి పడావో" కార్యక్రమం ప్రారంభించి జనవరి 22వ తేదీకి పదేళ్లు పూర్తయిన సందర్భంగా మార్చి 8వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా, గురువారం కలెక్టరేట్లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా, బేటి బచావో బేటి పడావో కార్యక్రమానికి సంబంధించి వాల్ పోస్టర్లను కలెక్టర్ అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నుంచి వెంకటేశ్వర్లుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని చెప్పారు. బాలికల ఎదుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బేటి బచావో బేటి పడావో కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని సుధారాణి, జిల్లా వైద్య శాఖ అధికారి శ్రీనివాసులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జోగులాంబ బ్రహ్మోత్సవాలకు మంత్రికి ఆహ్వానం

ఇటిక్యాల, జనవరి 23 ప్రభాతవార్త : అలంపూర్ పట్టణంలో వెలసిన జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో ఈ నెల 30వ తేది నుంచి ఫిబ్రవరి 3వ తేది వరకు జరగనున్న శ్రీ జోగులాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు, శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి మహా శివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని గురువారం హైదరాబాదులో ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ఈవో తదితరులు కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను కలిసి ఆహ్వానించారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి: ఎస్పీ జానకీ

బాలానగర్,జనవరి 23 ప్రభాతవార్త : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా బాలానగర్ మండల కేంద్రంలోని జనరల్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను గురువారం సాయంత్రం జిల్లా ఎస్పీ డి.జానకి సందర్శించారు. కళాశాల డార్మటరీ, మైదానంలో విద్యార్థుల ఆటలను పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థుల క్రమశిక్షణతో మెలగాలని, ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధగా విని, బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. తను కూడా గురుకులాల్లో చదువుకుని ఈ స్థాయికి వచ్చానని, విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తను చదువుకునే రోజుల్లో గురుకులాల్లో అన్ని సౌకర్యాలు లేవని, కానీ ఇప్పుడు అలా కాదని, అన్ని రకాల సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులు ఇంకా కష్టపడి చదివి మంచి స్థాయికి ఎదగాలన్నారు. బాలికలు ఇతర ప్రదేశాలకు వెళ్లినప్పుడు కొత్త వ్యక్తులను పరిచయం చేసుకోకూడదని వారికి ఫోన్ నెంబర్ ఇవ్వకూడదని వ్యక్తిగత పిన్ నెంబర్ చెప్పకూడదన్నారు. మీ చుట్టూరా ఉన్న ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అంజన్ రెడ్డి, సీఐ నాగార్జున గౌడ్, ఎస్సై తిరుపాజీ, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : మంత్రి జూపల్లి

ఖిల్లాఘణపురం జనవరి 23 ప్రభాతవార్త : అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తామని రాష్ట్ర అప్కారి టూరిజం శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఎంపీ మల్లు రవి అన్నారు. గురువారం మండల పరిధిలోని సలకలాపూర్ గ్రామంలో గ్రామ సభకు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని తెలిపారు. రైతులకు రైతు భరోసా అందజేస్తామని చెప్పారు. గ్రామస్తుల కోరిక మేరకు సలకలాపూర్ గ్రామంలో బ్యాంకులు ఏర్పాటు చేస్తామని స్కిల్ డెవలప్మెంట్ బోనానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. ఎమ్మెల్యే మేఘారెడ్డి మాట్లాడుతూ సలకలాపూర్ గ్రామం నుండి గౌరారం వరకు డీటీ రోడ్డును మంజూరు చేసి పనులు ప్రారంభిస్తామన్నారు. పై నాలుగు పథకాలలో పేర్లు లేని వారు ఎవరైనా ఉంటే అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ దరఖాస్తులు చేసుకోవాలని ఇది నిరంతర ప్రక్రియ అని ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆదర్శ్ సురభి పలువురు ప్రభుత్వ అధికారులు మండల పార్టీ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

రసాభాసగా గోప్లాపూర్ గ్రామసభ

- కాంగ్రెస్,బీఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం

- తమ గ్రామానికి ఎలాంటి లబ్ధి జరగలేదని గ్రామస్తుల నిలదీత

భూత్పూర్,జనవరి 23,ప్రభాతవార్త : గడచిన మూడ్రోజులుగా జరుగుతున్న గ్రామసభలకు అక్కడక్కడా ప్రజల నుంచి కొంత వ్యతిరేకత ఎదురౌతోంది.తమకింత వరకు ఎటువంటి పథకాలు అమలు కాలేవని ఆయా గ్రామాలు,పట్టణ ప్రజలు అధికారులను అధికార పార్టీ నాయకులను నిలదీస్తున్నారు.గురువారం భూత్పూర్ మున్సిపాలిటీ మూడో వార్డు గోప్లాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో కొంత రసాభాసనెలకొంది. గ్రామసభకు మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్ హాజరయ్యారు.కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం హామీలకే పరిమితయిందని,తమ గ్రామానికి ఎలాంటి పథకాలు అందలేవని తూర్పార పట్టగా,కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్,కాంగ్రెస్ ఎస్టీ సెల్ నాయకుడు లాలు నాయక్‌లు అడ్డుతగిలి బీఆర్ఎస్ నాయకులతో వాగ్వాదానికి దిగారు.దీంతో గ్రామసభ కొంత సేపు రసాభాసగా మారింది.పరిస్థితి జఠిలంగా మారడంతో పోలీసులు,మున్సిపల్ అధికారులు రంగప్రవేశం చేసి,జోక్యం చేసుకుని ఇరుపక్షాలను సముదాయించి పరిస్థితిని కొంతవరకు సద్దుమణిగించారు.ఒక దశలో కాంగ్రెస్ నాయకులపై బీఆర్ఎస్ నాయకులు ఎదురుదాడికి దిగారు.మొత్తం మీద గురువారం గోప్లాపూర్‌లో జరిగిన గ్రామసభ కొంత రసాభాసకు దారితీసిందని చెప్పకతప్పదు.

గోప్లాపూర్‌లో రసాభాసగా మారిన గ్రామసభ

మహా చండీయాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే పర్ణికరెడ్డి

నారాయణపేట టౌన్, జనవరి 23 ప్రభాతవార్త : నారాయణపేట మండలం లక్ష్మిపూర్ గ్రామం అంజనేయస్వామి ఆలయంలో నువ్వు కాక కళ్యాణ్ అర్థ మహా చండీయాగాన్ని గురువారం గ్రామస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు అనంతాచార్యులు బృందం, అర్చకుల మంత్రాలతో పుణ్యాహ వచనం, కలశస్థాపన, మహాన్యాస పూర్వాక రుద్రాభిషేకం, నవగ్రహ చండీ హోమాలను ఘనంగా నిర్వహించారు. దంపతులు హోమంలో పాల్గొని మొక్కుబడును చెల్లించుకున్నారు. అంతకుముందు ఆంజనేయ స్వామి వారికి అభిషేకంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డిపాల్గొన్నారు.

భర్తను కడతేర్చిన భార్య

కల్వకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త:కల్వకుర్తి మున్సిపాలిటిలోని ఇందిరానగర్ కాలనీలో భర్తను రోకలి బండతో తలపై బాధడంతో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఇందిరానగర్ కాలనీ చెందిన లక్ష్మణ్ (42)ను భార్య మస్తాన్‌మ్మలు బుధవారం రాత్రి ఇరువురు గొడవ పడి క్షణికావేశంలో భర్త లక్ష్మణ్‌ను భార్య మస్తాన్‌మ్మ రోకలి బండతో తలపై కొట్టిన సంఘటనలో భర్త త్రీవంగ గాయపడంతో చికిత్స నిమిత్తం ఉమ్మడి జిల్లా మహబూబ్‌నగర్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు. సమాచారం అందుకున్న సిఐ నాగార్జున సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మాధవరెడ్డి తెలిపారు.

అమృత్ పథకం ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు

ఆత్మకూరు జనవరి 23 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి అమృత పథకం ద్వారా దేశంలోని ప్రతి ఇంటికి మంచినీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ వెల్లడించారు. ఈ మేరకు గురువారం రోజు మండ మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూర్ పట్టణంలోని బీసీ కాలనీ ఆవరణలో కేంద్ర ప్రభుత్వం కేటాయించినటువంటి 17 కోట్ల నిధులతో చేపట్టనున్న ప్రతి ఇంటికి మంచి ఇంటి పథకం వాటర్ ట్యాంకుకు ఎంపీ డీకే అరుణమ్మ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గడచిన పది సంవత్సరాలుగా దేశాన్ని అభివృద్ధి పథంలో కొనసాగిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వానికి చేయూతనందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం పలు పథకాలకు నిధులు విడుదల చేస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సొమ్ముకడిది సోకొకడిది మాదిరిగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ప్రతి గ్రామంలో కేంద్ర ప్రభుత్వం నిధులతో అమలయ్యే సంక్షేమ పథకాలను కార్యకర్తలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అప్పుడే బిజెపి విధానాలను ప్రజలకు వివరించగలిగిన వారం అవుతామని ఆమె అన్నారు. రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో బిజెపి ఒంటరిగా పోటీ చేసి ప్రధాన ప్రతిపక్షంగా ఎదగాల్సిన సమయం ఆసన్నమైందని ఇందుకుగాను ప్రతి బిజెపి కార్యకర్త కంకణ బత్తుల ఈ పని చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మంచినీటి పథకానికి అమృత పథకం ద్వారా ఆత్మకూరు పట్టణానికి 17 కోట్ల కేటాయించినప్పటికీ భూమి పూజ కార్యక్రమానికి అధికార పార్టీ ఎమ్మెల్యే హాజరు కాకపోవడం తనను ఎంతగానో బాధించిందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. అంతకుముందుగా మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్మించినటువంటి భారతీయ జనతా పార్టీ జెండా కట్టను సందర్శించి బిజెపి పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బిజెపి నాయకులు అశ్విని కుమార్ ,మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,కౌన్సిలర్లు చెన్నయ్య ,మండల రామకృష్ణ ,మహేశ్వరి తదితరులతో పాటుగా పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరులోని సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీకే అరుణమ్మ

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే కసిరెడ్డి

వెల్దండ, జనవరి 23 ప్రభాతవార్త:పేద ప్రజల సంక్షేమం, వారి అభివృద్ధి కోసం సీఎం రేవంత్‌రెడ్డి అన్ని విధాల కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన గ్రామ సభకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. సంక్షేమ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలన్నారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏ ఒక్కరికి రేషన్ కార్డులు, గృహాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తున్నామని, రానివారెవ్వరు అధైర్యపడవద్దని, నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని లబ్దిదారులకు సూచించారు. రైతు భరోసా నిజమైన లబ్దిదారులకు అందించడానికే సర్వేలు చేయించామని, ప్రజా పాలనలోనే ప్రజలందరికి సరైన న్యాయం చేకూరుతుందన్నారు. గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఖాజా నజీమ్ అలీ, తహసీల్దార్ కార్తీక్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, నాయకులు పర్వత్‌రెడ్డి, మట్ట వెంకటయ్యగౌడ్, జక్కుల చిన్న జంగయ్యయాదవ్, రాజశేఖర్, నారాయణనాయక్, ఈశ్వర్‌జీ, వెంకటయ్య, శ్రీనివాస్‌యాదవ్, టి.శేఖర్, రమేష్‌గౌడ్, కొండలుయాదవ్, మల్లయ్య, మల్లేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

పెబ్బేరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుందాం: ఎమ్మెల్యే

పెబ్బేరు జనవరి 23 ప్రభాతవార్త : శ్రీరంగాపురం మండలంలోని శేర్ పల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుచుకుందామని, ఇందిరమ్మ రాజ్యంలో ఎవరు కూడా ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో నిరుపేదలందరికీ ప్రభుత్వ ఫలాలు అందించేందుకే నేడు ఈ గ్రామ సభ కార్యక్రమాలు ఏర్పాటు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పలాలను నేరుగా ప్రజలకు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నేడు ప్రజా పాలన గ్రామసభలను ఏర్పాటు చేసిందని ఈ గ్రామసభల్లో ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి చేకూరని ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందవచ్చునని ఆయన సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రజలంతా మోసపోయారని ప్రభుత్వం ద్వారా లభించే ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు నేరుగా అందలేదన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎన్నిక నిమిత్తం నేడు జరుగుతున్న ఈ గ్రామ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆయన సూచించారు..

పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు వంపిణీ.. గ్రామానికి చెందిన నాగరాజు గ్రామంలో సిసి కెమెరాను ఏర్పాటు చేసేందుకు 50వేల రూపాయలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎస్సై రామకృష్ణకి అందజేశారు. శేర్ పల్లి గ్రామంలోని పాఠశాలలో ఉన్న విద్యార్థులకు కాశన్న సాగర్ వితరణ చేసిన ప్లేట్లను గ్యాస్ సిలిండరును వంట సామాగ్రిని పాఠశాల యాజమాన్యానికి తూడి మేఘారెడ్డి అందించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి డీఈఓ

కల్వకుర్తి, జనవరి 23 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నాగర్‌కర్నూల్ జిల్లా డీఈఓ వెంకటరమణ గురువారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ రాంరెడ్డి, అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను, రికార్డులను, విద్యార్థుల హాజరు, యూనిట్ టెస్టు పరీక్షల ఉత్తీర్ణత, వార్షిక పరీక్షలకు ప్రిపరేషన్, విద్యార్థుల లాంగ్ ఆబ్సెంట్ గురించి తనిఖీ చేసి అడిగి తెలుసుకున్నారు. ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థుల యొక్క సంఖ్యను పెంచడమే కాక ఫలితాల శాతాన్ని పెంచాలని డీఈఓ సూచించారు. కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగర్‌కర్నూల్ జిల్లాలో చక్కటి విద్యను అందిస్తూ ప్రిన్సిపాల్, అధ్యాపకుల సమిష్టి కృషితో మంచి ఫలితాలను సాధిస్తుందని, భవిష్యత్తులో నిర్వహించబోయే వార్షిక పరీక్షల్లో 100 శాతం ఫలితాలు తేవాలని ఆదేశించారు. కళాశాలకు కావాల్సిన సైన్సు ప్రాక్టికల్స్ మౌళిక సౌకర్యాలు, సీసీ కెమెరాల ఏర్పాటును పరిశీలించారు. అనంతరం స్టడీ అవర్స్‌లో ఉన్న విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలకు రెగ్యులరుగా హాజరై, భయం లేకుండా బాగా చదవాలని పరీక్షలు మంచిగా వ్రాసి 100 శాతం ఫలితాలు తీసుకొని కల్వకుర్తి కళాశాలకు ఇంకా మంచి పేరు తేవాలన్నారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి కళాశాలలో విద్యార్థులకు చక్కటి యూనిఫామ్,ఐడికార్డ్స్ ఏర్పాటుచేసి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేస్తున్నారని, అధ్యాపకుల బృందం స్పిరిట్‌ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మహబూబ్ అలీ, మల్లేష్, భీమేష్, రాజేష్, బాలరాజ్, శ్రీనివాస్, మల్లికార్జున్, పరశురాం, శ్రీనివాస్, జుబేర్, గిరిబాబు, లక్ష్మికాంత్ సాగర్ మొదలగు వారు పాల్గొన్నారు.

బీచుపల్లి ఆయిల్ పామ్ నర్సరీని సందర్శించిన ఎండి యాస్మిన్ బాషా

గద్వాల,జనవరి 23 ప్రభాతవార్త : బీచుపల్లి ఆయిల్ ఫామ్ నర్సరీని సందర్శించి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయిల్ ఫెడ్ ఎం.డి, ఉద్యానవన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష గురువారం జోగులంబా గద్వాల జిల్లాలోని ఎర్రవల్లి మండలం బీచుపల్లిలో గల ఆయిల్ పామ్ నర్సరీ ,ఆయిల్ పామ్ మిల్లుకు సంబంధించిన పనులను ఆయిల్ ఫెడ్ ఏం.డి, ఉద్యాన శాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాష పరిశీలించారు. ఆయిల్ పేడ్ ,ఉద్యాన శాఖ అధికారులతో ఆయిల్ పామ్ తోటల విస్తీర్ణ, ఉద్యాన శాఖ పథకాలు గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీచుపల్లి ఫ్యాక్టరీలో ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించేందుకు రైతులకు ఒక వేదిక ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయిల్ పామ్ రైతులతో పంట సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. తదనంతరం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు, విస్తీర్ణం తదితర అంశాలపై కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ తో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఎం.ఏ. అక్బర్, ఆయిల్ ఫెడ్ జనరల్ మేనేజర్ సుధాకర్ రెడ్డి. ఉద్యానవన అధికారులు ఎం.రాజశేఖర్, మహేష్ ,ఇమ్రాన, ఆయిల్ ఫెడ్ జిల్లా ఇంచార్జి వి.వెంకటేష్, క్షేత్ర స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

సులభ పాఠ్య బోధనకు విద్యార్థులకు పాఠ్య ఈ పుస్తకాలు ఉపయుక్తం

కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్ టౌన్, జనవరి 23 ప్రభాతవార్త: మక్తల్ నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థినీ విద్యార్థులకు పదవ తరగతి పాఠాలు సులభంగా అర్థమయ్యేలా 2వ ,3వ యానిమేషన్, క్యుఆర్ కోడ్ కలిగిన స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించారు. ఆవిష్కరించిన వారిలో మక్తల్ నియోజకవర్గ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి సహకారంతో రూపొందించిన స్టడీ మెటీరియల్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా విద్యాధికారి గోవిందరాజు, బికేఆర్ ఫౌండర్ బాలకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తన సొంత ఖర్చులతో పదవ తరగతి చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా రూపొందించిన స్టడీ మెటీరియల్స్‌ను ఎమ్మెల్యే తయారు చేయడం ఎంతో గొప్ప విషయమని ప్రతీ ఒక్కరు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదవ తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులకు భోజనం స్వయంగా వడ్డించి విద్యార్థులలో కలిసి భోజనం చేశారు.

స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

ఏడాదిలో రోడ్లకు రూ.200 కోట్లు తెచ్చా..

పదేళ్లలో బీఆర్ఎస్ ఇచ్చింది రూ.93 కోట్లు

ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, జనవరి 23, ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరులో ఏ ఒక్క పేదవాడికి అన్యాయం జరిగినా తాను సహించేది లేదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు. గురువారం ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అనిరుధ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రేషన్ కార్డు కేవలం బియ్యం తీసుకోవడానికి మాత్రమే కాకుండా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల్లో లబ్ది పొందడానికి ప్రాతిపదికగా ఉంటోందని గుర్తు చేసారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ నాయకులు గ్రామ సభలలో ముందుండి అర్హత కలిగిన వారందరి పేర్లు జాబితాలలో రాయించాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తమ పార్టీకి ఓటు వేస్తేనే ఏ పథకమైనా ఇస్తామని ప్రజలను బెదిరించారని, కేవలం రాజకీయ కారణాలతో ఎంతో మంది అర్హులకు అన్యాయం చేసారని విమర్శించారు. పదేళ్ల టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో జడ్చర్ల నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలకు ఇచ్చింది రూ.93 కోట్లు కాగా, ఏడాది కాలంలోనే తాను తీసుకొచ్చింది రూ.200 కోట్లు అని ప్రస్తావించారు. జడ్చర్లకు రావాల్సిన రూ.30 కోట్ల ముడా నిధులను తమ కమీషన్ల కోసం మహబూబ్‌నగర్ కు మళ్లించి, జడ్చర్లకు తీరని ద్రోహం చేసిన మాజీ ఎమ్మెల్యే కు బీఆర్ఎస్ నేతలకూ అభివృద్ధి సంక్షేమంపై మాట్లాడే అర్హత లేదని ధ్వజమెత్తారు. జడ్చర్ల మండలంలోని నస్రుల్లాబాద్